# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 88 పేజీలు - 6 గురువారం 20 ఫిబ్రవరి 2025


## తాళం వేసిన ఇండ్లే టార్గెట్

**- రూ.11 లక్షల విలువ గల సొత్తు రికవరీ**

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19: తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ మిట్టపల్లి లక్ష్మణ్‌ను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మెటపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ విజయ్(28) అను అతను నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలో దొంగతనాలకు పాల్పడ్డాడు. మల్లాపూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది.

## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘన నివాళి

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వివరాలు 2లో

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

● ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19: అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివరాలు 2లో

## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19: ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెలువడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి వివరాలు 2లో

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

- ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ వివరాలు 2లో

- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

## వందశాతం మళ్లీ మనదే అధికారం

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వివరాలు 2లో

## బర్డ్‌ఫ్లూ కలకలం...

- 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు
- సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

తొలి అక్షరం/వనపర్తి,ఫిబ్రవరి19: జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

- కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్

## పగటి కలలుకంటున్న గులాబీ నేత

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ÷ాఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్లు జరిమానా వేసిన తప్పులేదు : కేటీఆర్

**తొలి అక్షరం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ₹4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది. ఒక్కో అబద్ధానికి రూ.7వేల సింగపూర్ డాలర్ల చొప్పున.. రెండు అబద్ధాలకు 14వేల సింగపూర్ డాలర్లను కట్టాలని ఆదేశించింది.

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 19వ వాయిదాను రైతులకు ఈ నెలలో చెల్లించనున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పిఎం కిసాన్ యోజన 19వ వాయిదా చెల్లింపులు ఈ నెల 24 నుంచి జరుగుతాయని ఆ వర్గాలు తెలిపాయి. అదే రోజు ప్రధాని మోడీ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ బీహార్‌లో కొన్ని వ్యవసాయ కార్యక్రమాలకు హాజరు కావలసి ఉంది. ఆయన పలు రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రారంభించవచ్చు.




## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

## వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పోడ్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19:** సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌంట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.

## లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

- అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య

**తొలి అక్షరం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

## గండిపేట సమీపంలో కారు బీభత్సం

**తొలి అక్షరం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** హైదరాబాద్ నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. శంకర్‌పల్లి నుంచి నార్సింగి వస్తుండగా.. బుధవారం తెల్లవారుజామున గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్పందించిన స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

## వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

## పగటి కలలుకంటున్న గులాబీ నేత

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి19:** మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

## సికింద్రాబాద్ పాస్‌పార్టు ఆఫీస్‌కు మాజీ సీఎం

**తొలి అక్షరం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. బుధవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి తన సతీమణితో కలిసి కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యూవల్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్లమాటిక్ పాస్‌పోర్టును సబ్‌మిట్ చేసి సాధారణ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేసీఆర్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌తో పాటు సతీమణి, జోగినపల్లి సంతోష్ ఆఫీస్‌లోకి వెళ్లారు. దాదాపు అరగంట పాటు రెన్యూవల్ ప్రాసెస్ జరిగింది. పాస్‌పోర్టు రెన్యూవల్ అనంతరం కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు నుంచి నందినగర్‌లోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా.. త్వరలో మాజీ సీఎం అమెరికాకు వెళ్తారనే ప్రచారం జోరుగా జరుగుతున్న వేళ కేసీఆర్ పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. పాస్ట్‌పోర్టు తీసుకున్న తర్వాత నెలా, రెండు నెలల్లో అమెరికా ప్రయాణం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ, సీఎం అవకముందు కూడా కేసీఆర్ అమెరికా గడప దొక్కిన దాఖలాలు లేవు. మనవడు హిమాన్షు అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసం అభ్యసిస్తున్న నేపథ్యంలో అక్కడకు వెళ్తారని, రెండు నెలల పాటు అక్కడే కేసీఆర్ ఉంటారనే ప్రచారం జరుగుతోంది.

## ప్రజల అవగాహన కొరకే మోడల్ హౌస్ నిర్మాణం

### - గృహ నిర్మాణ శాఖ డిఈ రాజయ్య

**తొలి అక్షరం/సర్పింహులపేట,ఫిబ్రవరి19:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకే మోడల్ హౌస్ నిర్మాణం చేపడుతున్నట్లు గృహ నిర్మాణ శాఖ డిఈ రాజయ్య తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి స్థానిక ఎంపీడీఓ కిన్నెర యాకయ్యతో కలిసి ముగ్గు పోశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇల్లును నిర్మించాలనే ప్రభుత్వ ఉద్దేశంతో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా.. అనే సందేహం ప్రజల్లో నెలకొందని దీనిని నివృత్తి చేయడానికే ప్రజలకు అవగా హన కల్పించే విధంగా మోడల్ హౌస్ నిర్మాణం చేపడుతు న్నామని,అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామ న్నారు. ఇంటి నిర్మాణ కొలతలు 400 చదరపు అడుగుల విస్తీర్ణ ంతో ఇంటి నిర్మాణం చేపట్టనున్నామని రెండు తలుపులు, రెండు కిటికీలు,ఒక వెంటీ లేటర్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తునట్లు తెలిపారు.

## ఎరువులను"ఈ పాస్" విధానం ద్వారానే విక్రయించాలి

### - వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఫిబ్రవరి 19:** ఎరువుల దుకాణం దారులు ఈ పాస్ విధానం ద్వారానే విక్రయించాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోనిపలు ఎరువుల దుకాణంలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించి, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లను మైంటైన్ చేయాలని ఎరువుల డీలర్లను కోరారు. ఎమ్మార్పీ రేటుకే విక్రయించాలని, ఎరువు లను పురుగు మందులను ఎమ్మార్పీ రేట్ కంటే ఎక్కువ రేటు కు విక్రయించిన వారిపై లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా అధికృత డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు పురుగులు రైతులు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాస్మీన్, టెక్నికల్ ఏవో రాజు, స్థానిక పురుగు మందుల అధికృత డీలర్ వేముల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమ,రాణా ప్రతాప్ రెడ్డిలని పరామర్శించిన గరికపాటి మోహన్ రావు

**తొలిఅక్షరం/ఫిబ్రవరి19(నర్సంపేట పట్టణం):** నర్సంపేట పట్టణంలోని రాష్ట్ర బిజెపి పార్టీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డిల మాతృ మూర్తి ఇటువంటి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని,గరిక పాటి మోహన్ రావు, బిజెపి రాష్ట్ర రాజ్యసభ సభ్యులు నర్సంపేటలోని వారి స్వగృహానికి స్వయంగా వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,వడ్డేపెల్లి నరసింహ రాములు,జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్,ఆబోతు రాజు యాదవ్,బాదం రంజిత్,యువ మోర్చ నాయకులు

# ప్రజాసమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్న తొలి అక్షరం దినపత్రిక సేవలు అభినందనీయం

- తొలి అక్షరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఫిబ్రవరి 19:** ప్రజలకు,పాలకులకు వారధిగా పనిచేస్తూ ప్రజాసమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయం అని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దిన పత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి

నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల పంతం సురేందర్, విక్రమ్, అమీర్, మాచర్ల శ్రీనివాస్, పూర్ణచందర్, పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు తిరుపతి రెడ్డి ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ.... పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని అందులో తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాత్ర ప్రత్యేకమైనదని కొనియాడారు.తొలి అక్షరం తెలుగు దినపత్రిక ప్రతి సంవత్సరం పెంపొందించుకుంటూ పోతూ మీడియా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, సోమరాజు శేఖర్,పెద్దగాని సోమయ్య,మంగళపల్లి రామచంద్రయ్య, వర్కింగ్ జర్నలిస్టులు దూలం శ్రీను, సంతోష్, పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు

# సమాజ పోరాట యోధులు జర్నలిస్టులు

- తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- సమాజం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- రాష్ట్ర సమాజాభివృద్ధికి పాత్రికేయులు ఎంతో కృషి చేస్తున్నారు
- ఎంపీ పోరిక బలరాం నాయక్,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్

**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో(సాంబ), ఫిబ్రవరి19:** సమాజ పోరాట యోధులు జర్నలిస్టులు అని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ లు అన్నారు.నూతన సంవత్సరాన్ని

పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దిన పత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ-బంగ్లా పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు ప్రజల మధ్య సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా చైతన్యానికి అనేక కథనాలు రాస్తూ మేలుకోలుపుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయం అని అన్నారు.సమాజంలో మార్పులు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఎప్పటికప్పుడు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారని కొనియాడారు.ప్రజలకు సంబంధించిన సమస్యలను అవినీతి అక్రమాలను వెలికితీస్తూ సమాజం కోసం పాటుపడుతున్న పాత్రికేయులకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు వర్కింగ్ జర్నలిస్టులు గాడిపల్లి శ్రీనివాస్, ప్రవీణ్ పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు

## వసతి గృహాల్లో ఎమ్మెల్యే అకస్మిక తనిఖీలు

- విద్యార్థుల ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
- ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని థీమా

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** ఆయన కనుచూపు ఎప్పుడు పేద విద్యార్థుల పేద ప్రజల విద్యా వైద్యం పైనే ఎందుకంటే నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యేగా అయ్యాడు ఆయనే షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎప్పుడు పేద విద్యార్థుల భవిష్యత్తుపై పేద ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించే ఎమ్మెల్యే ఆయననే అని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 740 మంది పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ ఆకలి తీర్చే అన్నదాతల మారాడు అదేవిధంగా బుధవారం నాడు షాద్ నగర్ పరిధిలోని కొందుర్గ్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ వసతి గృహాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేసి విద్యార్థులతో కలిసి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాలతోపాటు సంక్షేమ వసతి గృహాలలో చదువులు కొనసాగించే పేద విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని అది వారి భవిష్యత్తు పెట్టుబడి అని అదే రీతిలో విద్యార్థులు బాగా చదువుకోని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు భవిష్యత్తు శిఖరాలను అవరోధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి పురుషోత్తం విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 3వ రోజు స్కూలు విద్యార్థులకు కంటి పరీక్షలు

- కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ
- డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ....సూపరిండెంట్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారము షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 3వ రోజు కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులతో ప్రత్యేకమైన పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల వారి కంటి చూపు లోపాలకు అనుగుణంగా, కంటి అద్దాలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వము నుండి విద్యార్థులందరికీ ఉచితంగా కంటి అద్దాలను అందజేయబడుతుందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఆర్ బి ఎస్ కే టీములు వారు, ఆమనగల్ నుండి, మహేశ్వరం నుండి, శంషాబాద్ నుండి మరియు షాద్ నగర్ డివిజన్ నుండి, ఆర్ బి ఎస్ కే టీములవారు, వారి

వెహికల్ ద్వారా విద్యార్థులను షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించి తదుపరి వారి యొక్క గ్రామాలకు ఆర్ బి ఎస్ కే వెహికల్ ద్వారా పంపించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేసారు. మొదటిరోజు 278 మందిమంది విద్యార్థులకు, రెండవ రోజు 350 మంది విద్యార్థులకు, ఈరోజు అనగా మూడవరోజు 370 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత ఆప్తాలిమిక్, డాక్టర్ సౌజన్య ఆప్తాలిమిక్, డాక్టర్ పద్మలత, పి ఎం ఓ ఓ చంద్రశేఖర్, రమేష్, నరేందర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తిక్, డాక్టర్ సంధ్య మరియు ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ (రెవెన్యూ శాఖ) జిల్లా కేంద్రంలో రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన వీర బ్రహ్మచారి

**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 19:** బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సాయి, జగదాంబ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మచారి, ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు,ఖరీఫ్ 2024 -25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు, మిల్లులకు సంబంధించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు, జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు నిత్యం రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తామని ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు,ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ
- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ షాద్ నగర్ ప్రముఖులు శ్రీవర్ధన్ రెడ్డి, బండారి రమేష్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** తల్లి జిజియా భాయ్ నేతృత్వంలో రామాయణ మహాభారతం వంటి గాథలు విని నేర్చుకుని, ఉత్తమమైన వ్యక్తిత్వంతో, తను నమ్మిన భవాని మాత ఆశీస్సులతో మరాఠా సామ్రాజ్య స్థాపనకై పూనుకొని, హిందూ రాజ్యాన్ని దశ దిశల వ్యాపింపజేసిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈరోజు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని షాద్నగర్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద నుండి చత్రపతి శివాజీ మహారాజ్ వీరాభిమానులు ఆయన జయంతిని పురస్కరించుకొని శివాజీ విగ్రహం వద్ద నివాళులు అర్పించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన నవీన్ రెడ్డి మరియు కొందుటి నరేందర్, శ్రీవర్ధన్ రెడ్డి శివాజీ, బండారి రమేష్, మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి శివాజీ మహారాజ్ పై తమకున్న అభిమానాన్ని చాటుకుని బైకు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బజరందల్ నేతలు, చెట్ల వెంకటేష్, మల్చలం మురళి , మధు, సాయి యువకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్

**తొలి అక్షరం/ఫిబ్రవరి 19 నర్సంపేట:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నర్సంపేట మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి లు అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ను హారతితో ఆహ్వానించగా బీసీ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హైస్కూల్లు, జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి మొదటి సారి జరుగుతున్న ఈ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నన్ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి మరుపల వీరస్వామి, జిల్లా నాయకులు నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ అధ్యక్షురాలు ముంజలక్ష్మి, నల్లబెల్లి మండల నాయకులు నీల సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్, కొడకండ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లితండ్రులు

**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి19:** దంతాలపల్లి సెయింట్ మేరీస్ హై స్కూల్ లో ఫిబ్రవరి 19, 2025న పేరెంట్-టీచర్ మీటింగ్ (%్యావీ%)ని విజయవంతంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరస్పండెంట్ మరియన్న, చైర్ పర్సన్ విజయ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల బోధన పట్ల ఏమైనా అభ్యన్తరాలు ఉన్న పిల్లల తల్లితండ్రులను తెలియపర్చాలన్నారు.కరస్పాండెంట్ మరియన్న, చైర్ పర్సన్ విజయ, ప్రిన్సిపాల్ క్రాంతి కుమార్ ప్రసంగిస్తూ పిల్లల చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో. ఉపాధ్యాయులు విద్యార్థుల పురోగతి నివేదికలను పంచుకున్నారు మరియు తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యాసానికి మద్దతుగా చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.కరస్పాండెంట్ మరియాన్న అద్భుతమైన ప్రేరణాత్మక ప్రసంగాన్ని అందించారు, సమర్థవంతమైన సంతాన మరియు బోధనా పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. అతని స్ఫూర్తిదాయకమైన మాటలు యువ మనస్సులను పెంపొందించడంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ప్రోత్సహించారు.వారి పిల్లలు కూడా సెయింట్ మేరీ కుటుంబంలో భాగమైనందున, సంస్థకు మద్దతు ఇస్తున్న విలేకరులకు పాఠశాల కరస్పాండెంట్ మరియన్న కృతజ్ఞతలు తెలిపారు.ఈరోజు కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోంగ్లీ, కిరణ్, జాన్, రాజు, స్వరూప రాణి, మాధవి, నజుమా, స్రవంతి, రజిత,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్..

- బడ్జెట్ సవరించాలని తహసిల్దార్ రాజుకు వినతి..
- సిపిఎం మండల కార్యదర్శి సైదులు..

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఫిబ్రవరి 19:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు అందని ద్రాక్షగా ఉన్నదని,కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పేదలకు అనుగునంగా సవరించవలసిన అవసరం ఉన్నదని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు. బుధవారం నెల్లికుదురు సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ రాజు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సైదులు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు అనుగుణంగా కాకుండా కార్పొరేటు వ్యవస్థకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడాన్ని వ్యతిరేకించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 - 26 బడ్జెట్ కార్మికులకు కర్షకులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ కూలీలకు నిరుద్యోగులకు అసంఘటిత అసంఘటిత దళితులకు గిరిజనులకు బీసీ మైనార్టీ వర్గాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు.ఒకవైపు ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు బడా భూస్వాములకు అనుకూలంగా బడ్జెట్ కేటాయించి పేదలను కొట్టి పెద్దలకు పెట్టినట్లుగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అన్నారు. తక్షణమే సవరించి పేదలకు అనుగుణంగా బడ్జెట్ సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ బొల్లం ఎల్లయ్య, కొట్టం వెంకన్న, హరీష్ పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ముఖ్య అతిథులుగా శ్రీ కొత్తకోట శివానంద స్వామి
- శ్రీ చత్రపతి శివాజీ మహరాజ్ జన్మోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి ఉన్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకుని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బుగ్గారెడ్డి గార్డెన్స్ లో తలసేమియా వ్యాధి ఉన్న చిన్నారుల కొరకు బజరంగ్ దళ్ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.జే.పి కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహకార్యదర్శి మటం రాచయ్య ,బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ ,చెట్ల వెంకటేష్, బీజేపీ వంశీ, మంగ విజయ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నగర సహ సంయోజక్ రోళ గిరి మరియు వినయ్ ఆధ్వర్యం లో జరిగింది.విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు కురవగడ్డ భాను,హృషీకేశ్, శ్రీ కృష్ణ, సందీప్, జస్వంత్, గౌతమ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గగన శ్రీని ఆశీర్వదించిన విజ్ఞాన భారతి విద్యాలయం ఉపాధ్యాయ బృందం

**తొలిఅక్షరం/పర్వతగిరి, ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని చింత నెక్కొండ గ్రామం లో దబ్బెట శ్రీధర్ - రాజేశ్వరి ల కుమార్తె లు గగన శ్రీ,,నూతన వస్త్ర పుష్పాలంకరణ, విశ్వశ్రీ కి చెవులు కుట్టించుట కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన విజ్ఞాన భారతి విద్యాలయం కరస్పాండెంట్ అక్కెనపల్లి రజిత - సతీష్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాషా, సంపత్,అశోక్ అనిల్ కుమార్ , మిగతా ఉపాధ్యాయిని,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
- తుమ్మలపెల్లి సందీప్

**తొలిఅక్షరం/ఫిబ్రవరి 19(నర్సంపేట):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ..నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు,అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు,జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివెది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్ జీ,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్,యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను,తీసుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**తొలిఅక్షరం/కోరుట్ల ఫిబ్రవరి 19:** భారత దేశాన హిందూ సామ్రా జ్యన్ని నెలకొల్పిన వీరుడు భరత మాత ముద్దు బిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన ఛ త్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పూల మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి రేగుంటలో ఘ నంగా నిర్వహించారు ఈ కార్యక్ర మంలో హిందూ బంధువులు ప్రజ లు పాల్గొన్నారు

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ హత్య

**తొలిఅక్షరం/భూపాల్ పల్లి:** రాత్రి భూపాలపల్లిలోని రెడ్డి కాలనీ వద్ద 15 వార్డు కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి పై గుర్తుతెలియని దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన ఆ ప్రాంతవాసులను భయభ్రాంతులకు గురి చేసింది. అగంతకులు చేసినదాడిలో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. పోలీ సులుసంఘటనస్థలాన్ని చేరుకొని ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సొంటి రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్ల వాడ గ్రామానికి చెందిన చాగంటి మురళి – వెంకటమ్మ దంపతుల కుమారుడు రాకేష్‌బ్రత్యూష ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్ల శ్రీపాల్ రెడ్డి,మేరుకు విజయ్ మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెర బోయిన రమేష్ రెడ్ల వాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల రాజు వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ ఓల్డ్ విజయనగర్ కాలనీ శ్రీ మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్‌లోని గంధం శ్రీనివాస్ లక్ష్మి దంపతుల నూతన గృహ ప్రవేశం (సత్యనారాయణ స్వామి వ్రతం) కార్యక్రమంలో కేశం పేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, మల గారి సత్యనారాయణ, ఆకుల శ్రీశైలం, మల్చలం మురళి, శేఖర్, గంధం సురేందర్, గంధం ఆనంద్, పి.సంతోష్ పాల్గొన్నారు. నూతన గృహప్రవేశం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫర్నిచర్ షాప్ దగ్ధం పరిశీలించిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/వనపర్తి :** 22వ వార్డు బాలాజీ నగర్ కు చెందిన జీవన్ రావు ఫర్నిచర్ షాపు ప్రమాదవశాత్తు కాలిపోయింది స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ ప్రమాదంలో షాప్ లో ఉన్న సోఫా సెట్లు, కుర్చీలు, తలుపులు, దర్వాజాలు, డ్రెస్సింగ్ టేబుల్లు, టేబుల్ల తో పాటు గృహోపకరణానికి సంబంధించిన కట్టె ఫర్నిచర్, టేకు కట్టే ఇలాంటివి పూర్తిగా కాలిపోయాయని దాదాపు 80 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు జీవన్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుడు మాట్లాడుతూ ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇలాంటి అజ్జయిర్ ఎప్పుడు వద్దని బాధితుడుని ఎమ్మెల్యే ఓదార్చారుకార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ సత్యం సాగర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, ఎల్ఐసి కృష్ణయ్య, బి కృష్ణ, నక్క రాములు, మధు గౌడ్ యాదగిరి వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ శ్రీరంగాపురం శ్రీహరి టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ఎస్.కె ఆరిఫ్ ఇర్ఫాన్ అస్లాం వసీం కందికోట శ్రీను బషీర్ శ్రీకాంత్ హమీద్ గంధం సంగాకర గజ్జల విజయ్ శివ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల నెక్కొండ నందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించనైనది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో పదవ తరగతి విద్యార్థులు యాకుబ్ అలీ,ప్రధానోపాధ్యాయులుగా డీఈవోగా మానస, డిప్యూటీ ఈవో గా సరస్వతి ఎంఈఓ గా వర్షశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు పోషించిన పాత్రల యొక్క కష్టాలను మేము స్వయంగా అనుభవించామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విషయ బోధనకు గాను వారు సిద్ధపడితేనే తప్ప విషయాన్ని విద్యార్థులకు సక్రమంగా బోధించలేరని మేము ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పీఈటీలుగా అటెండర్లుగా విద్యార్థులు పాల్గొన్నారు చివరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న అనుభ వాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మీ లక్ష్యం వైపుగా పయనించాలని కోరారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి,పాల్గొని మాట్లాడుతు మన జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూల్స్ కి దీటుగా పని చేస్తున్నవి అని చెప్తూ,వచ్చే మార్చి మాసంలో జరగబోయే 10వ, తరగతి పరీక్షలు బాగా రాయలని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి, అని సూచించారు.ఈ కార్యక్రమానికీ అనుసంధానకర్తగా బండారి రమేష్ మరియు న్యాయనిర్ణేతలుగా సురేష్, ఐలయ్య, కుమారస్వామి, మరియు బిక్షపతి అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సారీ ఫంక్షన్‌కి హాజరైన కిసాన్ పరివార్ టీం సభ్యులు

- అధినేతల బహుమతి మర్చిపోలేనిది
- ఏనాటి బంధమో తెలియదు కానీ అందరం ఒకే చోట ఇలా కలిసాం
- ఆనందం వ్యక్తం చేసిన మరిపెడ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు

**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 19:** మరిపెడ మండల కోఆర్డినేటర్ కారంపొడి వెంకటేశ్వర్ల మనవరాలు సారీ ఫంక్షన్ వారి స్వగృహం అయిన ఖమ్మం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కిసాన్ పరివార్ సభ్యులు అన్ని మండలాల ఇన్చార్జులు పాల్గొని ఆడబిడ్డను ఆశీర్వదించడం జరిగింది అధినేతలు భూపాల్ నాయక్ డాక్టర్ వివేక్ లకు ప్రత్యేక ధన్యవాదాలునా మనవరాలు శారీ ఫంక్షన్ కి విచ్చేసిన నా కుటుంబ సభ్యులు అయినటువంటి కిసాన్ పరివార్ అన్ని మండలాల ఇన్చార్జిలకు మరియు నాకు రెండు కండ్ల లాంటి కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ మరియు సీఈవో డాక్టర్ వివేక్ ఆప్త మిత్రుడి లాంటి సురేష్ లకు మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఏ జన్మల బంధము నో తెలియదు కానీ ఈరోజు అందరం ఒక కుటుంబ సభ్యుల లాగా ఇక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు విషయం తెలియగానే రావడానికి వీలు లేకపోయినా మా అధినేతలు నాకు ప్రత్యేకంగా బహుమతి నీ కిసాన్ పరివార్ ఇన్చార్జిల ద్వారా పంపించినందుకు మనస్ఫూర్తిగా వారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ రుణపడి ఉంటా అన్నారు ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ లు ఏడెల్లి వెంకన్న విష్ణు గణేష్ రామ్మూర్తి ప్రవీణ్ వెంకటరత్నం పాల్గొనడం జరిగింది

# ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో శివాజీ జయంతి నిర్వహించడం జరిగింది, చత్రపతి శివాజీ 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని కున్బీ బీసీ కులంలో పుట్టిన శివాజీ ఏ సింహాసన వారసత్వం లేకుండా స్వసక్తితో ఒక సొంత రాజ్యాన్ని స్థాపించిన గొప్ప వీరుడు, లౌకికవాది,శివాజీ,ఛత్రపతి శివాజీ మత సామలస్యం పాటించి హిందూ ముస్లిం భాయి భాయి అనే పాఠాలు నేర్పిన మహోన్నత వ్యక్తి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరగకుండా శూద్ర జాతి అన్న నిపంతో కిరీటం పెట్టకుండా ఆపివేసింది మాత్రం ఒక మనువాద భావాజాలం. హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం బ్రాహ్మణునికి, క్షత్రియునికి మాత్రమే రాజయ్యే హక్కు ఉంది.దాంతో శివాజీ పట్టాభిషేకం కార్యక్రమానికి కాశీ నుంచి అప్పుడు గగాబట్టుడు అనే ఒక బ్రాహ్మణునడు శివాజీ కి తిలకం దిద్ది పట్టాభిషేకం చేయడం జరిగింది.శివాజీ జయంతి ఉత్సవాలను చిన్న కోర్పుల్ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ ఛత్రపతి జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తూ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గంగపురి వరుణ్ సందేశ్, కొయ్యడ నాగరాజు,శిరబోయిన అరవింద్, బానోతు గణేశ్, ఎలక జీవన్, చింతల రామ్ చరణ్,బొడ్డుపల్లి శ్రీకృష్ణ,పుట్ట మణికంఠ, చిన్న కొర్పుల్ లోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, వీరన్న, మిగతా ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాఠశాల పిల్లలు,గ్రామస్తులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్,గంగపురి సుధాకర్ గౌడ్, చిరుబోయిన యకాంబ్రం, కొయ్యడ ఐలయ్య, అంగన్వాడి టీచర్ జంపాల కృష్ణవేణి, పిట్టల రాజ్ కుమార్ కారో బార్, బొడ్డు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మనువాదుల ప్రతినిధి కాదు, బహుజనుల ప్రతినిధి చత్రపతి శివాజీ మహారాజ్

- శూద్రుడు అనే అక్కస్సుతో అవమానించారు
- చత్రపతి శివాజీ కలలు కన్నా రాజ్యం బహుజన రాజ్యం... బిఎస్పి నేత రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్
- చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం: షాద్నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గం లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సొంటె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ షాద్నగర్ బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని బహుజన్లందరూ పండగగా నిర్వహించాలని, చత్రపతి శివాజీ మహారాజ్ మనువాద పీష్వా బ్రాహ్మణుల ప్రతినిధి కాదు, బహుజనుల ప్రతినిధి అని కొనియాడారు. ఆయన కలలు కన్నా బహుజన రాజ్యం కోసం, బహుజన యువత ఆయన పోరాట స్ఫూర్తితో యుద్ధం చేయవలసిన ఆవశక్యత ఎంతైనా ఉందని తెలిపారు, శూద్రుడనె( బీసీ ) అక్కసుతో ఆయనను పట్టాభిషేక సభలో మనువాద పీష్వా బ్రాహ్మణులు ఎడమ కాళీ బొటనవేలుతో వీర తిలకం దిద్ది అవమానించారని, ఆ పీష్వా బ్రాహ్మణుల వారసులే నేటి కాంగ్రెస్ బిజెపి పార్టీలని దుయ్యబట్టారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లు చత్రపతి కి జరిగిన అన్యాయాన్ని బహుజన యువతకు పేద ప్రజలందరికీ తెలియజేయడానికి చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తి కి అనుగుణంగా పోరాటం చేసి చత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో ప్రయాణించి ఆయన పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత అంతా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కోశాధికారి గాదిపాక మోజస్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొండేటి మహేందర్, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నీరటి రాజు, ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షులు కోస్కి రాజు, షాద్నగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు పొట్ట నరసింహులు, బీఎస్పీ పార్టీ యువ నాయకులు కొండేటి శరత్ చమార్, కమ్మదనం సెక్టార్ నాయకులు జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నల్ల బెల్లం గుడుంబాని ఉపేక్షించేది లేదు

- మరిపెడ ఎస్ఐ బోలగాని సతీష్ గౌడ్
- అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టివేత
- ఆటోను స్వాధీన పరచుకొని పలువురిపై కేసు నమోదు

**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లో ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ ఆదేశాల మేరకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది ఈ క్రమంలో గిరిపురం శివారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి నల్ల బెల్లం మరియు పట్టిక AP 16 TX 2954 అనే నంబర్ గల అప్పి ఆటోలో సుమారు పది బస్తాల నల్ల బెల్లం 50 కేజీల పట్టిక ను గుర్తించిన పోలీసులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటిని అక్రమంగా తరలిస్తున్నటువంటి నిందితులు అయినటువంటి బానోతు నరేష్ తండ్రి లింగయ్య గ్రామం రేఖ తండా (చింతల గడ్డ తండా)మరొక గుగులోతు దేవేందర్ తండ్రి బాల్య వెంకురాం తండా (బావోజీ గూడెం) కి చెందిన వారిగా గుర్తించి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ మాట్లాడుతూ పలుమార్లు ఇలాంటి అక్రమార్కుల పైన కఠినంగా కేసులు పెట్టడం జరిగింది అన్నారు గతంతో పోలిస్తే చాలావరకు తండాల్లో గ్రామాల్లో గుడుంబాని నియంత్రించాం అన్నారు ఇకపైన ఎక్కడైనా ఇలాంటి చర్యలకు పాలు పడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు అన్నారు ఇంకా కఠినమైన చర్యలు తీసుకుంటాం ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే ఇటువంటి చెడు వ్యర్థాల నుంచి ప్రజలను సురక్షితంగా కాపాడతాం అన్నారు

# కొనసాగుతున్న పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

**తొలిఅక్షరం/పర్వతగిరి, ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని విజ్ఞాన భారతి విద్యాలయం చింత నెక్కొండ లో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కేటాయించబడిన ఎస్ ఎస్ సి ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం పర్వతగిరి మండలంలో కొనసాగింది. ఈ క్రమంలో చింత నెక్కొండలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో పదవ తరగతి పరీక్షల పరిశీలన జరిగింది, మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి, వెరిఫైంగ్ ఆఫీసర్ ఆచార్య ప్రద్యున్న టీం సభ్యులు పాక రమేష్, ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో వెరిఫికేషన్ టీం సభ్యులు విజ్ఞాన భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలక బృందం విద్యార్థుల రికార్డులు,రిజిస్టర్లు, ఫార్మేటివ్ అసెస్మెంట్ లో విద్యార్థులు సాధించిన మార్కులు పరిశీలించారు. కార్యక్రమంలో విజ్ఞాన భారతి విద్యాలయం కరెస్పాండెంట్ అక్కెనపల్లి సతీష్ కుమార్ ఉపాధ్యాయులు పాషా, అనిల్ కుమార్, అశోక్ ,సంపత్ రమేష్, సుధాకర్, సరిత తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పత్రికా రంగం జవాబు దారి తనంతో ఉండాలి

- తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- విశ్వాసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఒకటి
- పత్రికలు అంటే ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్

**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో(సాంబ), ఫిబ్రవరి19:** నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనదనిపత్రికా రంగం జవాబు దారి తనంతో ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దిన పత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ స్థానిక కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలందరి ఆదరణ అభిమానులతో పత్రికా రంగంలో నూతన వరవడితో అనాదికాలంలోనే విశ్వాసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఒకటని అన్నారు.పత్రికలు అంటే ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని వర్ణించారు. పత్రికల్లో వచ్చే వార్తలు,కథనాలు విధి నిర్వహణలో పోలీసులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు,టౌన్ సీఐ దేవేందర్,రూరల్ సీఐ సర్వయ్య,టీయూడబ్ల్యూజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో సాంబ పస్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధే జర్నలిజం

- నిజాయితీతో కూడిన వార్తలను ప్రచురించడంలో తొలి అక్షరం ముందుంటుంది
- తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగిలి వెంకటేశ్వరరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఫిబ్రవరి19:** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధే జర్నలిజం అని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగిలి వెంకటేశ్వరరావు అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో బుధవారం ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగిలి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ..... నిజాయితీతో కూడిన వార్తలను నిర్భయంగా ప్రచురించడంలో తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.గత 4-5 సంవత్సరాలుగా "తొలి అక్షరం" ప్రజల ఆశీస్సులు పొందిందని కొనియాడారు.నాణ్యమైన వార్తలను ప్రచురించడంలో ఎల్లప్పుడూ ముందుండడం విశేషమన్నారు.జర్నలిస్టులు వాస్తవాలను వెల్లడించాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.జర్నలిజం అంటే అవినీతి, అన్యాయాలను వెలికితీసే ఆయుధమని అభివర్ణించారు.

# అమ్మా కట్ట మైసమ్మ తల్లి... చల్లంగా ఉండేలా దీవించమ్మా

- కట్ట మైసమ్మ దేవాలయ అభివృద్ధికి దాతల సహకారం
- 25 బ్యాగుల సిమెంట్ బస్తాలు అందజేసిన సిహెచ్ కుమార్
- కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి19:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో గల కట్ట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అన్నదాన సత్రం భవనానికి నేడు షాద్నగర్ పట్టణానికి చెందిన సి.హెచ్ కుమార్ తన వంతు సహకారంగా 25 సిమెంటు బ్యాగులను ఇచ్చి దేవాలయ అభివృద్ధికి సహకరించారు. కుమార్ అమ్మవారి దేవాలయానికి తన వంతు సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి గుడి నిర్మాణం లో భాగంగా ఇంకా కొన్ని అభివృద్ధి పనులు మిగిలిపోయాయని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి కావలసిన స్థలం ఉన్నప్పటికీ ఇంకొంతమంది దాతలు సహకరించి దేవాలయ అభివృద్ధిలో భాగం కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన కుమార్ కి దేవాలయ కమిటీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ప్రధాన కార్యదర్శి అందే జంగరాజ్ ప్రచార కార్యదర్శి మంచిర్యాల సురేష్ సల్ల మహేష్ అశోక్ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంథనిలో మృతదేహం కలకలం

**తొలి అక్షరం/మంథని:** మంథని పట్టణంలోని పోచమ్మ వాడ సమీపాన గల కాలువలో మృత దేహంకు సంబంధించిన వివరాలు మంథని ఎస్ఐ.డి రమేష్ తెలిపిన సమాచారం ప్రకారం..మంచిర్యాల జిల్లా ఏఎస్ఆర్ నగర్ కు చెందిన తిప్పని శంకరయ్య 80 సం"రాలు అతను మద్యానికి బానిసై ఇంట్లో నుండి వెళ్లిపోయే అలవాటు వుంది. అలా బయటికి వెళ్లిపోయి రెండు,మూడు రోజులకి వచ్చేవాడు. కాని పదిహేను రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వచ్చి తిరిగి రాకపోవడంతో అతని కుమారుడు తిప్పని లక్ష్మణ్ నస్పూర్ పోలీస్ స్టేషనులో సమాచారం అందించగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బుధవారం రోజున మంథని పట్టణ పోచమ్మ వాడ వాసి బిరుదు సతీష్ రోజువారి తన పొలం పనుల నిమిత్తం వెళ్తుండగా పక్కనే ఉన్నా కెనాల్ లో మృతదేహం పడి ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతుడి బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారి కుటుంబ సభ్యులు వచ్చి తన తండ్రి శవంగా గుర్తించారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసినట్లుగా మంథని ఎస్ ఐ తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి

**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 19:** కాజీపేట మండల 45 డివిజన్ పరిధిలో ఉన్న కుమ్మరిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్మెట రాజు నర్మెట కృష్ణవేణి (మహిళా అధ్యక్షురాలు) అత్తమ్మ అయిన నర్మెట బుచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్య బారిన పడి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొని, బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, భరోసానిచ్చి, ఆర్థిక సాయం అందించారు. కర్ర హరీష్ రెడ్డి వెంట కుమ్మరిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మాతంగి రవి, సీనియర్ నాయకులు దామెరుప్పుల సాంబయ్య, ప్రణయ్, కృష్ణ హరీష్‌లు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 19:**27న జరగనున్న వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా.., సుబేదారి లా కాలేజీలో ఉన్న పోలింగ్ సెంటర్ ను సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు. బుధవారం ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకో కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నామని సీఐ తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 19:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు. రామచంద్రపురం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఆహ్వాన పత్రికను మాజీ మంత్రికి నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, రామచంద్రపురం కురుమ సంఘం అధ్యక్షులు తొంట నరసింహ, ఒగ్గ రవి, క్రాంతి కిరణ్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ,రాణా ప్రతాప్ రెడ్డిని గరికపాటి మోహన్ రావు పరామర్శ

**తొలి అక్షరం/నర్సంపేట ఫిబ్రవరి 19:** బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి మరియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటివల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు వారి వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపెల్లి నరసింహరములు, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, బాదం రంజిత్, యువ మోర్చ నాయకులు కొంకిస విష్ణుష్ గౌడ్, సన్నిహితులు నియోజకవర్గ నాయకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.